RNI. No. TELTEL /2022/ 89348

మన వార్తలు.. మన సమాచారం.. మన విశేషాల మాగాణ.. మన..

# తెలంగాణ అవతరణ

ఆత్మ గౌరవ అక్షర సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 4 సంచిక : 153 | పెద్దపల్లి | ఎడిటర్ : పి. రామకృష్ణ | బుధవారం, జూన్,3, 2026 | పేజీలు : 8 | వెల : రూ. 5/-



# తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా..?

## రావొద్దనడానికి మీరెవరు: పవన్ ఫైర్

- తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన
- బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- చెరువు కబ్జా ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్
- తాను తెలంగాణకు వ్యతిరేకం కాదని, విభజన తీరునే తప్పుపట్టానని వెల్లడి



**హైదరాబాద్,జూన్,2:** తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైనఅనుబంధం ఉందని,ఈ ప్రాంతంపై ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తననివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు.

ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈనిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు.

దాడులు చేస్తామని హెచ్చరిస్తు న్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు," అని తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన 'వారాహి' వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈగడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.

**విభజన తీరునే వ్యతిరేకించాను:** తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష" అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్:** తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. "హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నా.

ఆభూమిని పరిశీలించండి. నేనుకబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు" అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే:** తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు,కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. "ఇన్నాళ్లూ ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీచేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి" అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు.

తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తెలంగాణలో చిచ్చుపెట్టొద్దు

## - పవన్‌పై అద్దంకి దయాకర్ ఫైర్

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే సభ ఎందుకని ప్రశ్న..?
- రాష్ట్రంలో చిచ్చు పెట్టేందుకే పవన్ ప్రయత్నిస్తున్నారని దయాకర్ విమర్శ..
- పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని ఆరోపణ



**హైదరాబాద్,జూన్,2:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్?పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యక్రమం నిర్వహించాలన్న నిర్ణయంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈచర్య ద్వారా తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూ స్తున్నారా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు అత్యంత పవిత్రమైన రోజున సభ పెట్టడం ద్వారా పవన్ కల్యాణ్ ఏం సందేశం ఇవ్వాలను కుంటున్నారని నిలదీశారు. తెలంగాణ ప్రశాంతంగా ఉండటం పవన్‌కు ఇష్టం లేదా అని ఆయన ప్రశ్నించారు. జనసేన తలపెట్టిన కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన తర్వాత తెలంగాణను లక్ష్యంగా చేసుకునే బీజేపీ వ్యూహంలో భాగంగానే పవన్ ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ బీజేపీ, సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఆయనకు తెలంగాణపై మొదటి నుంచీ వ్యతిరేకత ఉందని విమర్శించారు. బీజేపీ విష కౌగిలిలో చిక్కుకోవద్దని పవన్‌కు హితవు పలికారు. నరనరాన తెలంగాణ వ్యతిరేకత నింపుకున్న వ్యక్తి ఇక్కడ రాజకీయం చేస్తామంటే ఊరుకుంటామా అన్నారు.

రాష్ట్ర విభజన సమయంలో కూడా పవన్ కల్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగామాట్లాడిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. తెలుగు ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. ఏపీలో పాలనపై దృష్టి పెట్టకుండా తెలంగాణ వ్యవహారాల్లో అనవసర జోక్యం చేసుకోవడం తగదని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సభకు నిరాకరిస్తే,కనీసం ప్రెస్ మీట్‌కు అవకాశమివ్వాలని చెప్పడం విడ్డూరమని అన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుంటే బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

# హైదరాబాద్ పోక్సో కేసు: నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించిన కోర్టు

- మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో 70 ఏళ్ల వృద్ధుడికి శిక్ష
- 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించిన హైదరాబాద్ ప్రత్యేక కోర్టు
- పోక్సో చట్టం కింద దోషిగా తేల్చిన న్యాయస్థానం
- రూ.5,000 జరిమానా విధిస్తూ కీలక తీర్పు



**హైదరాబాద్,జూన్,2:** హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్ట పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో 70 ఏళ్ల వృద్ధుడికి ప్రత్యేక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. పోక్సో చట్టం కింద దాఖలైన ఈ కేసులో హైదరాబాద్ ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం ఈ కీలక తీర్పును వెలువరించింది.

2023లో చాంద్రాయణగుట్ట ప్రాంతానికి చెందిన మహమ్మద్ జమీరుద్దీన్ (70) అనే వ్యక్తి మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేసి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.

ఈ కేసుకు సంబంధించిన విచారణను ప్రత్యేక పోక్సో కోర్టు నిర్వహించింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు జమీరుద్దీన్‌ను దోషిగా నిర్ధారించింది. అతనికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం..

## తెలుగులో శుభాకాంక్షలు తెలిపిన పీఎం మోదీ, అమిత్ షా!

### నేడు తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం - పోరాట పటిమకు తెలంగాణ ప్రతీక అన్న మోదీ

### దేశ ప్రగతిలో తెలంగాణ కీలక పాత్ర : అమిత్ షా



**న్యూఢిల్లీ,జూన్,2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలకు తెలుగులో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ తన 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో నేతలిద్దరూ ట్విట్టర్ వేదికగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం సాహసం, సంకల్పం, పోరాట పటిమకు ఒక శక్తిమంతమైన ప్రతీక అని ప్రధాని మోదీ కొనియాడారు. ఇక్కడి ప్రజల సృజనాత్మకత, వ్యాపార నైపుణ్యాలు అద్భుతమైనవని, వికసిత భారత్ కలని సాకారం చేయడంలో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని స్పష్టం చేస్తూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అమిత్ షా సైతం తెలుగులోనే తన సందేశాన్ని పంచుకుంటూ తెలంగాణ విశిష్ట సంస్కృతిని, పారిశ్రామిక నైపుణ్యాన్ని అభినందించారు. దేశ ప్రగతిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని, రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ కీర్తిని మరింత పెంచుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొంటూ ఆయన తన సందేశాన్ని 'జై తెలంగాణ'తో ముగించారు.

దేశంలోని ఇద్దరు అగ్రనేతలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు ఇక్కడి ప్రజలకు గౌరవపూర్వకంగా మాతృభాషలోనే శుభాకాంక్షలు తెలపడంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

# ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి: భట్టి విక్రమార్క

### అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న మల్లు భట్టి

### రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రత్యర్థులే లేరని వ్యాఖ్య - బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని విమర్శ



**హైదరాబాద్,జూన్,2:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ 'ఎస్ఐఆర్ మ్యాపింగ్' అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వే డుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు ప్రత్యర్థులే లేరని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ తీరును తప్పుబడుతూ.. "భారతీయ జనతా పార్టీ పక్కా రైతు వ్యతిరేక పార్టీ" అని ఆయన దుయ్యబట్టారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వాలకు, పార్టీలకు ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని.. తాము చేసిన పనులే మాట్లాడతాయని చెప్పారు. ఇప్పటికే జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏంటో నిరూపించుకుందని ఆయన గుర్తుచేశారు. ఇదే క్రమంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం త్వరలోనే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# సీఎం విజయ్‌తో చిదంబరం అత్యవసర భేటీ..!

- రాజ్యసభ సీటు కాంగ్రెస్‌కు ఇవ్వాలని కోరినట్లు సమాచారం
- షణ్ముగం రాజీనామాతో రాజ్యసభ సీటుకు ఉపఎన్నిక
- అసెంబ్లీలో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల బలం
- కాంగ్రెస్ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు
- టీవీకే ఏకపక్షంగా గెలిచే అవకాశం



**చెన్నై,జూన్,2:** తమిళనాడు రాజకీయాల్లో రాజ్యసభ ఉపఎన్నిక వేడి మొదలైంది. సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రం నుంచి ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి ఉపఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఈ భేటీ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

**కాంగ్రెస్ అభ్యర్థన:** కొత్తగా అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ బయట నుంచి మద్దతు ఇస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అసెంబ్లీలో ఆ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. తమ పార్టీ అభ్యర్థికి అధికార కూటమి మద్దతు ఇవ్వాలని చిదంబరం సీఎం విజయ్‌ను కోరారని తెలుస్తోంది. హైకమాండ్ సూచన మేరకే ఆయన ముఖ్యమంత్రిని కలిసినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ఎందుకు ఈ ఉపఎన్నిక?:**

గతంలో ఏఐఏడీఎంకే తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న షణ్ముగం ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మైలం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. దాంతో ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ ఖాళీ ఏర్పడింది. ఈ స్థానాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల చేసింది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాల ప్రకారం ఈ సీటును గెలుచుకునే పూర్తి అవకాశం అధికార టీవీకే కూటమికే ఉంది.

**సీఎం విజయ్ నిర్ణయం ఏంటి?:** తమిళనాడు అసెంబ్లీలో టీవీకే పార్టీకి సొంతంగా 107 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మిత్రపక్షాల మద్దతు కూడా ఉండటంతో ఆ పార్టీ ఏకపక్షంగా గెలిచే పరిస్థితి ఉంది. అయితే ఈ సీటును కాంగ్రెస్‌కు కేటాయించాలా? లేదా తమ పార్టీ అభ్యర్థినే బరిలోకి దించాలా? అనే అంశంపై సీఎం విజయ్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీనిపై తమ పార్టీ సీనియర్ నాయకులు, కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తామని విజయ్ పేర్కొన్నట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## మారుతోన్న బెంగాల్..

భారత సరిహద్దులో అత్యంత కీలకమైన చికెన్ నెక్ కేంద్రం చేతుల్లోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేసే కీలకమైన 'చికెన్ నెక్' (సిలిగురి కారిడార్) ప్రాంతంపై కేంద్ర ఏజెన్సీల నియంత్రణ పెరిగే ముఖ్యమైన అభివృద్ధి చోటు చేసుకుంది. ఈ ప్రాంతంలోని సుమారు 120 ఎకరాల భూమి, జాతీయ రహదారి మార్గాలను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీ ఎస్ ఎఫ్)కు అప్పగించాలని సువేందు అధికారి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 22 కి.మీ. పొడవైన ఈ సంవేదనాత్మక ప్రాంతంపై కేంద్రం పట్టు మరింత బలపడనుంది. చికెన్ నెక్ అనేది భౌగోళికంగా చాలా సన్నటి, వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన కారిడార్. ఇది పశ్చిమ బెంగాల్‌ను అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, త్రిపుర వంటి ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాంతం ఈశాన్య భారత అభివృద్ధికి 'జీవనాడి'లాంటిది. బంగ్లాదేశ్ సరిహద్దుతో పొరుగున ఉన్నందున, ఇక్కడ భద్రతా సవాళ్లు ఎక్కువ. సరిహద్దు అతిక్రమణలు, చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఇతర అనుచిత కార్యకలాపాలకు ఈ ప్రాంతం లక్ష్యంగా మారే అవకాశం ఉంది. తాజా నిర్ణయం ద్వారా భద్రతా దృక్పథం మార్చాలని అధికారులు భావిస్తున్నారు. స్థానిక అంతరాయాలు తగ్గి, భద్రతా బలగాలకు స్వేచ్ఛగా కదలికలు సాధ్యమవుతాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చే సంభావ్య బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చు. ఈ చర్య దేశ భద్రతా దృక్పథంలో భాగంగా చూడాలి. ఇటీవలి కాలంలో సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారఅరాచకం నుంచి మొదలు పెడితే అన్యాయం వరకు.. అక్రమం నుంచి మొదలుపెడితే దుర్మార్గం వరకు.. దౌర్జన్యం నుంచి మొదలుపెడితే హింస వరకు.. ఇలా ఎన్ని పదాలుంటే అన్ని పదాలు.. వెస్ట్ బెంగాల్లో మమతా పరిపాలనకు సరిపోవు. గుండా రాజ్ దర్జాగా సాగింది. రక్తపాతం అడ్డు లేకుండా నడిచింది. 15 సంవత్సరాలు పాటు వెస్ట్ బెంగాల్ రావణకాష్టం లాగా రగిలిపోయింది. 15 సంవత్సరాలుగా అడ్డుకుంటూనే ఉంది.. జాతి ప్రయోజనాలు ఆమెకు అవసరం లేదు. దేశ ప్రయోజనాలు అవసరం లేదు. ఆమెకు కావాల్సింది ఓటు బ్యాంకు రాజకీయాలు. తన అధికారం కోసం.. ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఏకంగా దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టింది. చివరికి 15 సంవత్సరాల పాటు దేశ భద్రతతో ఆడుకుంది. చివరికి పాపం పండి ఓడిపోయింది. 15 సంవత్సరాల పరిపాలన కాలంలో వెస్ట్ బెంగాల్లో మమత బెనర్జీ సృష్టించిన అరాచకాలు మామూలువి కావు. చివరికి తన అధికారాన్ని పదిలం చేసుకోవడానికి బంగ్లాదేశ్ మంచి వచ్చిన వారికి ఓటు హక్కు.. ఆధార్ కార్డు వంటి సదుపాయాలు కల్పించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఒక మతం వారికి విపరీతమైన ప్రయారిటీ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో బెంగాల్ రాష్ట్రం పూర్తిగా అదుపు తప్పిపోయింది. కేంద్రం పాటు లేకుండా పోయింది. దేశ భద్రతపరంగా అత్యంత సున్నితమైన ఈ రాష్ట్రంలో అక్రమ చొర బాట్లు నిత్యం జరగడం మొదలుపెట్టాయి. చివరికి మమత ఆగడాలు తట్టుకోలేక అక్కడి ప్రజలు ఇటీవల ఎన్నికల్లో బిజెపికి అధికారాన్ని కట్టబెట్టారు. ఫలితంగా అక్కడ విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బెంగాల్ రాష్ట్రంలో చికెన్ నెక్ రహదారి అత్యంత ముఖ్యమైనది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాలకు ఇది సరిహద్దుగా ఉంది. ఈ రహదారి పొడవు 122 కిలోమీటర్లు ఉంటుంది. 22 కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని భద్రతను ఇకపై బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చూసుకుంటుంది.. ఈ కారిడార్ చుట్టూ బిఎస్ఎఫ్ కంచె నిర్మిస్తుంది. దీనివల్ల సరిహద్దు దేశాల నుంచి చొరబాట్లు రాకుండా ఉంటాయి.. కేవలం చైనా, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మాత్రమే కాకుండా.. మనదేశంలో ఉన్న ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ పెంచడంలో చికెన్ నెక్ రహదారి అత్యంత కీలకం.. ఈ రహదారికి సంబంధించిన 120 ఎకరాలను వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సుబేందు అధికారి బిఎస్ఎఫ్ కు అప్పగించారు. 15 సంవత్సరాల పాటు ఇలా ఇవ్వకుండా మమతా బెనర్జీ కేంద్రాన్ని ఇబ్బంది పెట్టింది. సుబేందు మాత్రం కేవలం 15 నిమిషాల్లోనే దీనిని బిఎస్ఎఫ్ కు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కారిడార్ పరిధిలో ఉన్న ఏడు ప్రాంతాలలో రోడ్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మిస్తుంది. ఈ ప్రాంతంలో వర్షాలు పడటం వల్ల కొండ చరియలు విరిగిపడేవి. దీంతో ఈశాన్య రాష్ట్రాలకు రాకపోకలు అంతగా ఉండేవి కాదు. ఈ రహదారిని అప్పగించాలని కేంద్రం అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. మమత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. చివరికి ప్రజలకు ఆగ్రహం కలిగి. మమత పరిపాలనకు ఎండ్ కార్డు పడింది. అయితే ఇక్కడే ఆమె అక్రమ పరిపాలనకు సంబంధించిన ఒక్కొక్క అంశాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత బెంగాల్ రాష్ట్రంలో టిఎంసి కార్యాలయాలు మూతపడ్డాయి. మొన్నటిదాకా ఒక వెలుగు వెలిగిన ఆ కార్యాలయాలు ఇప్పుడు అమావాస్య చీకటిని తలపిస్తున్నాయి. ఇటీవల కోల్కతా నగరంలోని బిధాన్ నగర్ పరిధిలోని డివిజన్ కార్యాలయాన్ని తెరిచారు. అందులో కుప్పలుగా ఆధార్ కార్డులు బయటపడ్డాయి. అవన్నీ కూడా పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సి ఉంది. వాటిని అందకుండా టీఎంసీ కార్యకర్తలు తమ వద్ద ఉంచుకున్నారు. ఆ ఆధార్ కార్డులు మొత్తం బిజెపి కార్యకర్తలవి. పశ్చిమ బెంగాల్లో ఎలక్షన్ కమిషన్ సర్ అనే విధానాన్ని అవలంబించింది. అందులో ఆధార్ కార్డును కూడా స్వీకరించింది. ఆధార్ కార్డును అందకుండా చేసి బిజెపి కార్యకర్తల ఓట్లను దూరం చేయాలని మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తలు భావించారు. ఎన్నికల్లో బిజెపి అధికారం సాధించిన తర్వాత.. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్పడిన అన్యా యం వెలుగులోకి వచ్చింది. అయితే ఇది కేవలం ఒక వార్డు పరిధిలోనే కాకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితి ఉందని అక్కడి బిజెపి నాయకులు చెబుతున్నారు. ఆధార్ కార్డులను దగ్గర పెట్టుకొని బిజెపి కి ఓట్లు పడకుండా చేసేందుకు టీఎంసీ కార్యకర్తలు అనేక రకాలుగా అక్రమాలకు పాల్పడ్డారు. ఆధార్ కార్డులను అందకుండా చేశారు.. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తల దుర్మార్గాలు సాగలేదు. చివరికి ప్రజాస్వామ్యంలో అణిచివేతకు అవకాశం లేదని బెంగాల్ ప్రజలు తీర్పు చెప్పాచివరికి బెంగాల్ రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వం మారడంతో చికెన్ నెక్ రహదారి బిఎస్ఎఫ్ ఆధీనంలోకి వచ్చేసింది. తద్వారా ఇక్కడ కంచె నిర్మాణం వేగవంతం కానుంది. అంతేకాదు ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది.




# ఆర్థిక ఆయుధంగా ఇరాన్



న్యూఢిల్లీ, : ఇరాన్?అమెరికా మధ్య ఉద్రిక్తతలు హోర్మూజ్ జలసంధిని కేంద్రంగా మరింత తీవ్రస్థితి చేరాయి. చర్చలు విఫలమై, ఇరాన్ జలసంధిపై కఠిన నియంత్రణలు ప్రకటించింది. ప్రపంచ చమురు సరఫరా దీనిపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఆర్థిక ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇస్లామాబాద్‌లో 21 గంటల సుదీర్ఘ చర్చలు ఫలితం లేకుండా ముగిశాయి. అమెరికా అణు కార్యక్రమంపై 20 సంవత్సరాల ఫ్రీజ్, జలసంధి దిగ్బంధనాలు డిమాండ్ చేసింది. ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా 'అర్థరహిత' షరతులను తిరస్కరించి, యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ చేసింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఇరాన్‌కు బ్యాడ్ న్యూస్' అని హెచ్చరించారు. ఈ క్రమంలో ఇరాన్ శత్రుదేశా లకు షాక్ ఇచ్చేలా కొత్త చట్టం రూపొందిస్తోంది. ఇరాన్ సంయుక్త సైనిక ఆదేశాలు జలసంధిని తమ పూర్తి నియంత్రణలో ఉంచుతూ, అమెరికా దిగ్బంధనాలు ఉన్నంతకాలం రవాణాను అడ్డుకుంటామని ప్రకటించాయి. గత 50 రోజుల్లో ఆంక్షలు విధించి, ఇటీవల తెరిచినా మళ్లీ మూసివేశారు. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు ఇది కీల యం. తాజా నిర్ణయంతో చమురు రవాణాకు బ్రేక్ పడింది. పార్లమెంటరీ సివిల్ ఇంజనీరింగ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రెజాయ్ కూచీ ప్రకటించిన ముసాయిదా తుది దశలో ఉంది. ఇజ్రాయెల్ సంబంధ నౌకలపై పూర్తి నిషేధం ఉంటుంది. హర్మూజ్ దాటాలంటే జాతీయ భద్రతా మండలి అనుమతి తీసుకోవాలి. యుద్ధం కారణంగా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించకపోతే ప్రయాణానికి అనుమతి ఇవ్వరు. రవాణా రుసుము ఇరాన్ కరెన్సీలో మాత్రమే చెల్లించాలి. భద్రత 'ఉచితం కాదు' అని ఉపాధ్యక్షుడు మహ్మద్ రెజా ఆరిఫ్ హెచ్చరించారు. ఇరాన్ నిర్ణయంతో చమురు ధరలు 100-120 డాలర్ల వరకు రికార్డు స్థాయిలు చేరాయి. హర్మూజ్ మూసివేతతో 20 శాతానికిపైగా పెరిగే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాల నుంచి 40 శాతంపైగా చమురు దిగుమతి చేసుకునే భారత్ ఇప్పుడు ఆఫ్రికా, రష్యా నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుటటోంది. మరోవైపు పెట్రోల్?డీజిల్ ధరలు 15?90 శాతం పెరిగాయి. చైనా, యూరప్‌లో కూడా ఇంధన కొరత పెరుగుతోంది. మధ్యప్రాచ్య చమురుపై ఆధారపడి ఉన్న భారత్‌లో పెట్రో ఉత్పత్తుల ధరలు ఆకాశతాకు తాయి. ఇరాన్ ప్రతీకార వ్యూహం ఆర్థిక ఆయుధంగా మారింది. చర్చలు ఆలస్యమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు. భారత్ వంటి దేశాలు వైవిధ్యమైన మూలాలపై దృష్టి పెట్టాలి.

# జాతీయ పార్టీగా జనసేన

జనసేన

అనంతపురం, : జనసేన నాయకత్వం ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తోంది. ఏపీలో కూటమిపరంగా అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ.. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీ విస్తరణ పై సరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో కేరళలో ఆ పార్టీ విస్తరణ జరిగింది. ఆ రాష్ట్రంలో వివిధ పార్టీల్లోని 200 మంది నేతలు జనసేనలో చేరడంవిశేషం. జనసేన అగ్ర నేతలు నాగబాబు, రామ్ తాళ్లూరిల సమక్షంలో కేరళలో జనసేనలో చేరికలు పెరిగాయి. కేరళ నుంచి వచ్చిన వినతులు మేరకు పవన్ కళ్యాణ్ స్పందించారు. నాగబాబు తో పాటు రామ్ తాల్లూరిలను అక్కడకు పంపించారు. అయితే కేరళలో పెద్ద ఎత్తున నేతలు జనసేనలో చేరడం ఇప్పుడు కొత్త ప్రచారానికి తెరతీసింది. మున్ముందు జనసేన రాజకీయ ప్రయాణం దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించనుందని అర్థమవుతోంది. పవన్ కళ్యాణ్ఎప్పుడు దూకుడు రాజకీయాలు చేయలేదు. జనసేన పరంగా దూకుడుగా అడుగులు వేయలేదు. ముందుగా ఏపీలో సిద్ధాంత పరంగా ముందుకు వెళ్లారు. సంప్రదాయ రాజకీయ పార్టీ మాదిరిగా అస్సలు వ్యవహరించలేదు. తమ పార్టీ సిద్ధాంతాలు నచ్చితేనే కొనసా గాలని కుండబద్దలు కొట్టారు నాయకులకు. భారతీయ జనతా పార్టీ మాదిరిగా సిద్ధాంత పరంగా జనసేనను నిలబెట్టాలని చూశారు. ఈ క్రమంలో హిందుత్వ వాదాన్ని, సనాతన ధర్మ పరిరక్షణ నినాదాన్ని అందుకున్నారు. దీని వెనుక లోతైన వ్యూహం ఉంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. కానీ బలమైన సిద్ధాం తాల నడుమ అవి కొనసాగుతున్నాయి. తమిళనాడులో ద్రవిడ సిద్ధాం తం పూర్తిగా రాజకీయ పార్టీలను కబలించింది. అటువంటి చోట సనాతన ధర్మం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసి.. ఒక వర్గం ప్రజలను ఆకర్షించగలిగారు పవన్ కళ్యాణ్. ఇప్పుడు అదే వ్యూహంతో దక్షిణాది రాష్ట్రాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఇప్పుడు కేరళలో అది వర్క్ అవుట్ అయ్యేలా కనిపిస్తోంది. పెద్ద ఎత్తున నేతల చేరిక.. తిరువనంతపురంలోజరిగిన జనసేన సమావేశంలో చాలామంది నేతలు ఆపార్టీలో చేరారు. ప్రధానంగా నేషనల్‌లేబర్ పార్టీ, హిందుస్థాన్ అవామీ మోర్చా, ఆల్ ఇండియా ముస్లిం లీగ్ పార్టీ, లోక్ జనశక్తి పార్టీ, రాష్ట్రీయలోక్ దళ్, కాంగ్రెస్ పార్టీలనుంచి 200మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. అయితే ఈ ఉత్సాహం చూస్తుంటే మాత్రం తదుపరి లక్ష్యంగా కర్ణాటక పై దృష్టి పెట్టే ఛాన్స్ కనిపిస్తోంది. క్రమేపి తమిళనాడుతో పాటు తెలంగాణలో కూడా పార్టీ విస్తరించి.. జాతీయ పార్టీగా అవతరించే దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా పవన్ కళ్యాణ్ భావజాలం భాషలతో పాటు ప్రాంతాలకు అతీతంగా దేశస్థా యిలో ప్రజలను ఆకట్టుకుంటుందని జనసేన నాయకత్వం భావిస్తోంది.

# గుంతల రోడ్లతో విసుగు..

## పోర్షే కారుపైనే సిమెంట్ కలిపిన యువకుడు..

బెంగళూరు: బెంగళూరు నగరంలోని గుంతల రోడ్లపై విసుగు చెందిన ఓ వ్యాపారవేత్త వినూత్నంగా తన నిరసన తెలియజేశాడు. అధికారులు పట్టించుకోకపోవడంతో తానే స్వయంగా రంగంలోకి దిగాడు. ఏకంగా తన ఖరీదైన పోర్షే కారు బానెట్‌పైనే సిమెంట్ మిశ్రమాన్ని కలిపి, రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అఖిల్ హేమాద్రి అనే వ్యాపారవేత్త తన ఎరుపు రంగు పోర్షే కారులో నిర్మాణ సామాగ్రితో దెబ్బతిన్న రోడ్డు వద్దకు చేరుకున్నాడు. ఆ తర్వాత, తన కారు బానెట్‌నే సిమెంట్ కలపడానికి ఒక ఉపరితలంగా వాడుకున్నాడు. విలాసవంతమైన కారును ఇలాంటి పనికి వాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. సిమెంట్ మిశ్రమాన్ని జాగ్రత్తగా తయారు చేసి, గుంతలో వేసి రోడ్డును బాగు చేయడానికి ప్రయత్నించాడు. ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయింది. ఓఖరీదైన స్పోర్ట్స్‌కారును రోడ్డు మరమ్మతు వంటి సాధారణ పనికి ఉపయోగించడం చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. బెంగుళూరు నగరంలో, ముఖ్యంగా వర్షాకాలం తర్వాత తరచూఎదురయ్యే గుంతల సమస్యపై ప్రజల్లో ఉన్న తీవ్ర అసంతృప్తికి ఈ సంఘటన అద్దం పడుతోందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అఖిల్ చేసిన పని వింతగా ఉన్నా, ఒక ముఖ్యమైన సమస్యను వెలుగులోకి తెచ్చిందని ప్రశంసిస్తున్నారు.

## వైమానిక దళంలో ఉద్యోగం సాధించిన యువతి కి కలెక్టర్ కోయ శ్రీహర్ష సన్మానం.

మార్కండేయ కాలనీ , జూన్ 02. 2026(తెలంగాణ అవతరణ) భారత వైమానిక దళంలో ఉద్యోగం సాధించిన పోతారం గ్రామానికి చెందిన చిప్ప శశి వర్షిని నీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ సేవలో భాగస్వామ్యం అవుతున్న శశి వర్షిని మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ఇతర యువతులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. అనంతరం శశి వర్షిని తన తల్లి చిప్ప వసంత, తమ్ముడు చిప్ప శశాంక్, మరియు ఇతర కుటుంబ సభ్యులతో కలెక్టర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కలెక్టర్ గారి అభినందనలు అందుకోవడం తమకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ






తెలంగాణ అవతరణ ప్రతినిధి గోదావరిఖని :జీడికే ఓసిపి 5 మైన్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆర్ జి వన్ టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శంకర్ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపినారు కార్యక్రమంలో ఓసిపి 5 టీబీజీకేఎస్ నాయకులు పోలాడి శ్రీనివాస్ , అడ్డగట్ల గోపి, పెంద్రు వెంకట్ రెడ్డి, గుండు శ్రావణ్, నూతి రాజ్ కుమార్, భాస్కర్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, ‹పతాప్, దాసరి శంకర్ మరియు టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి ఉద్యోగులు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




తెలంగాణ అవతరణ, గోదావరిఖని, జూన్ 2: రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ 128 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతూ తమ కుమార్తెల వివాహాలను ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోగలుగుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పోరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అప్పు ఇచ్చేందుకు నిరాకరణ..

## రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగిని హత్య చేసిన దంపతులు

న్యూఢిల్లీ: రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగిని దంపతులు అప్పు అడిగారు. ఆయన నిరాకరించడంతో ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని హత్య చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు భార్యాభర్తలను అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 63 ఏళ్ల మాధో రామ్ రిటైర్డ్ ఆర్బీఐ ఉద్యోగి. భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడుతో కలిసి మందిర్ మార్గ్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. కాగా, ఏప్రిల్ 19 ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ఇంటి మొదటి అంతస్తులోని గదిలో కత్తి గాయాలతో మాధో రామ్ పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు.



# 'చేయూత'లో చేతివాటం

**- కొత్త పెన్షన్ లిప్పిస్తాం...కొత్త పెన్షన్ లిప్పిస్తాం - కొంత మంది కార్పొరేటర్ల ఇంటింటి నినాదమిది**
**- దరఖాస్తుతో పాటు డబ్బులు డిమాండ్ - మార్గదర్శకాలు రాకముందే పైసల్ వసూళ్లు**
**- మా ద్వారా దరఖాస్తు చేస్తేనే పెన్షన్ లు వస్తాయని అబద్ధపు ప్రచారం**



(తెలంగాణ అవతరణ– గోదావరిఖని):'ఆలులేదు సూలు లేదు... కొడుకు పేరు సోమలింగం' అన్నట్టు తయారైయ్యింది కొత్త పెన్షన్ ల తీరు. ప్రభుత్వం ఇంకా మార్గదర్శకాలను ప్రకటించక ముందే 'చేయూత' లో చేతివటం మొదలయ్యింది. కొత్తగా వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్యాప్య పెన్షన్ కొరకు గత బడ్జెట్ లో నిధులు కేట్ష?యుంచింది. 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్ లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మొదటగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న కొత్త వారికి పెన్షన్ లు మంజూరు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. కాని వాటికి సంబందించిన మార్గదర్శకాలను అధికారికంగా ఇప్పటికి విడుదల చేయలేదు. ఇదిలావుంటే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కొత్త పెన్షన్ దరఖాస్తుల కొరకు కౌంటర్ తెరిచారు. ఇదే కొంత మంది దళారులకు వరంగా మారింది. డివిజన్ లలో పెన్షన్ రాని వారీ నుంచి మీకు పెన్షన్ ఇప్పిస్తాం... దరఖాస్తుతోపాటు అన్ని మేమే చూసుకుంటామని అమాయకుల నుంచి డబ్బులు గుంజుతున్నారు. డబ్బులు ఇవ్వక పోతే పెన్షన్ రాదని బెదిరిస్తున్నారు. ఒక్క దరఖాస్తుదారుని నుంచి రూ. 5 వేల నుంచి 10 వేల వరకు వసూలు చేస్తున్నారు. అయితే ఇలా వసూలు చేస్తున్న వారిలో కొంత మంది కార్పొరేటర్లు ఉండడం గమనార్హం. కొంతమంది కార్పొరేటర్లు నేరుగా డబ్బులు వసూలు చేస్తుండగా, మరి కొంత మంది వారీ అనుచరులతో డబ్బులు వసూలు చేయూస్తున్నారు. డబ్బులు ఇచ్చినట్టు ఎవరికీ చెప్పవద్దని, ఒక వేల చెబితే పెన్షన్ రాకుండా చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో దరఖాస్తు దారులుకూడ ఈ విషయాన్ని బయటికి పొక్కనీయడం లేదు. అంతే కాక కొంత మంది కార్పొరేటర్లు మా డివిజన్ కు ఇంత కోట వచ్చిందని వారికీవారే ఓ చిట్టా తయారు చేసుకుని డబ్బులు ఇచ్చిన వారి పేర్లు అందులో రాసుకుని వేలకువేలు డబ్బులు గుంజుతున్నారు. ఇది తెలియని అమాయక ప్రజలు తమకు పెన్షన్ వచ్చినట్టేనని తెగ సంబుర పడుతున్నారు. ఇప్పటికైనా ఇక్కడి ఎమ్మెల్యే, కమిషనర్ పెన్షన్ విధివిధానాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## సింగరేణి అర్జీ-1లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



తెలంగాణ అవతరణ, గోదావరిఖని, జూన్ 2: ఆర్.జి 1 ఏరియాలో ఘనంగా "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు" మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిఎం లలిత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా–1 ఆద్వర్యంలో ఉదయం జియం ఆఫీసులో ముఖ్య అతిధిగా హాజరై జెండా ఎగుర వేసి తెలంగాణ వేడుకలను ప్రాంరంభించారు. అనంతరం ముఖ్య అతిథులు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు తెలంగాణ తల్లి చిత్రపటమునకు, ప్రొఫెసర్ స్వర్గీయ శ్రీ జయ శంకర్, అమర వీరుల చిత్ర పటాలకు, అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ గీతాలపనతో వేడుకలను ప్రారంభించడము జరిగింది. అనంతరం కళాకారులు ఆధికారులు, ఉద్యోగులతో జిఎం కార్యాలయం జ్యోతి ప్రజ్వలన చేసి పచ్చా జెండా ఊపి తెలంగాణా ర్యాలిని జియం ప్రారంభించడం జరిగినది. ఈ తెలంగాణా ర్యాలి జిఎం కార్యాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహాము వరకు కొనసాగి జియం, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఇట్టి "తెలంగాణ రన్" లో వివిధ సాంస్కృతిక కళాకారులు నృత్య కళకారులు, భవాని పోతురాజుల వేషాలు, మహిళల డప్పు చప్పుళ్ళు, బోనాలు, కోలాటం, బతుకమ్మలు, డిజే సౌండ్ సిస్టంతో నృత్యాలు చేస్తూ వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సమ్మర్ కోచింగ్ విద్యార్థులు, అధికారులు, యూనియన్ నాయకులు, సింగరేణి సేవా సమితి సభ్యులచే వివిధ సాంప్రదాయ ప్రదాన వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, ఏఐటియుసి జియం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, యస్.ఓ.టు జియం చంద్రశేఖర్, సి.ఎం.ఓ.ఐ కార్యదర్శి కోలా మల్లేష్, ఎజియం రామ్మోహన్ రావు, ఎజియం అంజనేయులు, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏజెంట్స్ రమేష్, చిలుక శ్రీనివాస్, అధికారులు ధనలక్ష్మి భాయి, జితేందర్ సింగ్, వరప్రసాద్, పర్సనల్ అధికారులు రవీందర్ రెడ్డి, వేణు సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హన్మంతరావు, సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, పెద్ద ఎత్తున ఉ ద్యోగులు పారిశ్రామిక ప్రజలు అన్ని గనుల శాఖధికారులు పాల్గొన్నారు.

## ఆలయాలకు రక్షణ కరువు...

హైదరాబాద్, : దేవాలయాల్లో దేవుడి సొమ్ముకు రక్షణ కరువవుతోంది. భక్తులు భక్తితో సమర్పించే కానుకలు, ఆభరణాల నిర్వహణలో కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో విలువైన సొత్తు మాయమవుతోంది. చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి బల్కంపేట ఎల్లమ్మ, సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయాల వరకు పలుచోట్ల అవకతవకలు వెలుగుచూశాయి. చిక్కడ పల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఒక భక్తుడు అందజేసిన 2.30 కిలోల వెండి కిరీటానికి సంబంధించి రశీదు ఇవ్వకపోవడం, దానిని రిపేరు పేరుతో బయటకు పంపి నాలుగేళ్లు దాటినా తిరిగి తీసుకురాక పోవడం చర్చనీయాంశమైంది. దీనిపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు విచారణ జరిపి, ఈఓ కె.రామాంజనేయులుపై సస్పెన్షన్‌వేటువేశారు. అలాగే బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో బంగా రు, వెండి వస్తువుల నిర్వహణలో లోపాలు, బయోమెట్రిక్ హాజరు పాటించకపోవడం వంటి కారణాలతోఈఓ శేఖర్, సూపరిం టెండెంట్ హైమావతిలను అధికారులు సస్పెండ్ చేశారు.సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో అమ్మవారి ఆభరణాల లెక్కల్లో భారీ తేడాలున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. 2006 నాటి లెక్కల ప్రకారం ఆలయంలో 5 కిలోల 473 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు ఆభరణాలు ఉండాలి. కానీ 2017లో నాటి ఈఓ స్వాధీనం చేసుకున్న సమయంలో కేవలం 2 కిలోల 132 గ్రాముల 94 మిల్లీగ్రాముల నగలకు సంబంధించిన వివరాలే ఉన్నట్లు సమాచారం. మిగిలినఆభర ణాల ఆచూకీపై స్పష్టత లేదని ఆలయ పరిరక్షణ సంస్థ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు.చాలాచోట్ల భక్తులు సమర్పించే వెండి, బంగారు కానుకలకు ఆలయ అధికారులు రశీదులు ఇవ్వడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయి. దులపల్లికి చెందిన సుజాత అనే భక్తురా లు సంతోషీమాత ఆలయానికి వివిధ సందర్భాల్లో సమర్పించిన 1.25 కేజీల వెండి, 21 గ్రాముల నెక్లెస్, బంగారు ముక్కుపుడకలకు రశీదు అడిగితే అధికారులు దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలయ ఆభరణాల రక్షణ కోసం దేవాదాయ శాఖ కొన్ని స్పష్టమైన నిబంధనలు విధించింది.భక్తులు సమర్పించే బంగారానికి తూకం వేసిన రశీదు, ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఇవ్వాలి.ప్రతి వస్తువును ఫోటో తీసి, దాని వివరాలను ఈఓ, ఛైర్మన్, అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాలకు పంపాలి.నిత్యం అలంకరించే నగలు అర్చకుల ఆధీనంలో ఉండాలి, మిగిలినవి బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి

## కమలంలో జోష్...



విజయవాడ, : జనసేన పార్టీని అన్ని రకాలుగా బలోపేతం చేయాలనే యాక్షన్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇప్పటికే చాలా వరకు పార్టీ కమిటీల ఏర్పాటును పూర్తి చేసిన జనసేన చీఫ్, సభ్యత్వ నమోదును స్పీడప్ చేశారు. 20 లక్షల సభ్యత్వాలు టార్గెట్‌గా సుదీర్ఘంగా డ్రైవ్ చేస్తున్నారు. ఇదే కాకుండా పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించేందుకు లీడర్లను సిద్ధం చేశారు. ఇందుకోసం ఎంపిక చేసిన అధికార ప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. ఇటీవల జనసేన పార్టీపైనా, పవన్ కల్యాణ్ పైనా వస్తున్న కొన్ని విమర్శలను తిప్పికొట్టడంలో స్పోక్స్ పర్సన్స్ పూర్తి స్థాయిలో సక్సెస్ కావట్లేదన్న భావనతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొందరు నేతలు పార్టీ వేదికలపై, టీవీ డిబేట్లు, ప్రెస్‌మీట్లలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి..తలనొప్పులు తెచ్చి పెడుతుండటంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధికార ప్రతినిధులు పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించాలని..అలా అని లైన్ దాటి మాట్లాడొద్దని డైరెక్షన్స్ ఇచ్చారు పవన్.పార్టీ అధికార ప్రతినిధులకు రెండు రోజుల పాటు ట్రైనింగ్ వర్క్‌షాప్ నిర్వహించింది జనసేన. పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికార ప్రతినిధులకు వివిధ అంశాలపై ఈ శిక్షణ తరగతులు పెట్టారు. ముఖ్యంగా మీడియా చర్చల్లో బాధ్యతాయుతంగా, సమర్థంగా పాల్గొనే నైపుణ్యాలను ఈ రెండు రోజుల వారికి శిక్షణ ఇచ్చారు. ఇకపై రెగ్యుల ర్‌గా వీరంతా పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించను న్నారు. ఇటీవలే పార్టీ కార్యవర్గ సమావేశంలో పవన్ కల్యాణ్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తాను ఒక్కడినే మాట్లాడాలా? మీరంతా ఉండి ఎందుకు అని ప్రశ్నించడంతో కొందరు ఎమ్మెల్యేలు ఇప్పటికే యాక్టివ్ అయ్యారు. అవసరం అయ్యినప్పుడల్లా మాట్లాడుతున్నారు. అయితే చర్చా వేదికల్లోనూ పార్టీ వాయిస్‌ను వినిపించేలా అధికార ప్రతినిధులకు హితబోధ చేశారు.మాట పదునుగా ఉండాలి. బూతులు మాట్లాడొద్దు. మహిళల జోలికి అసలే వెళ్లొద్దు. వ్యక్తిగత అంశాల ముచ్చటే వద్దు. సబ్జెక్ట్ బేస్డ్‌గా కౌంటర్ ఉ ండాలి. పిన్ టు పిన్ ఇచ్చి పడేయాలంతే అంటూ స్పోక్స్ పర్సన్స్‌కు జనసేన శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇచ్చారు. అనవసర విషయాలను ప్రస్తావించి ఇరకాటంలో పడొద్దని..లైన్ దాటి మాట్లాడితే ప్రజల్లో చులకన అవుతామన్న విష యాన్ని మర్చిపోవద్దన్నారు. అలాగని విపక్షం ఏ విమర్శ చేసినా తమకేం పట్టనట్లు ఉంటే కుదరదని

## కాంగ్రెస్ హటావో సింగరేణి బచావో
## సింగరేణి పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి



(తెలంగాణ అవతరణ ప్రతినిధి గోదావరిఖని) తేదీ.07.06.2026 ఆదివారం రోజున సా"4.00 గం"లకు శ్రీమయి కన్వెన్షన్ హాల్, కాశిపెల్లి ఎన్టిపిసి గోదావరిఖని నందు కలదు ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా ". తన్నీరు హరీష్ రావు బిఆర్ఎస్ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వస్తున్నారుబికావున ఈ కార్యక్రమానికి వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఆర్జీవన్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి సెంట్రల్ కమిటీ నాయకులు పోలేటి శ్రీనివాసరావు చిలకలపల్లి శ్రీనివాస్ బ్రాంచ్ కమిటీ కళాధర్ రెడ్డి కొండ్రం అంజయ్య దూట శేషగిరి అభిషేక్ మచ్చ దేవేందర్ ఆరిఫ్ మహేందర్ రెడ్డి నరేష్ ఫిట్ సెక్రెటరీలు మురళి తిరుపతి రవీందర్ లక్ష్మణ్ గోపి మల్లేష్ శంకర్ భాస్కర్ మధు నరేష్ రాకేష్ అనిల్ ముఖ్య నాయకులు సింగరేణి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైజింగ్ రామగుండం అభివృద్దే మా లక్ష్యం

**- మేయర్ మహంకాళి స్వామి**



తెలంగాణ అవతరణ, గోదావరిఖని, జూన్ 2: ఎం ఎల్ ఎ సహకారంతో రైజిశీగ్ రామగుండంగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని, అదే మా లక్ష్యమని మేయర్ మహంకాళి స్వామి అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యంగా గత రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రం పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు మరియు సంక్షేమ రంగాలలో గణనీయమైన అభివృద్ధిని నమోదు చేసిందని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, విద్యా ,వైద్య రంగాల బలోపేతం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడుతున్నాయని అన్నారు. రామగుండం నగరశీ "తెలంగాణ రైజింగ్" లక్ష్యాలకు అనుగుణంగా ఎం ఎల్ ఎల్ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆద్వర్యంలో, మంత్రి వర్యులు డి. శ్రీధర్ బాబు సంపూర్ణ సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. పాలక వర్గం వచ్చిన వంద రోజుల కాలంలో రామగుండం నగరాన్ని ఒక అందంమైన పరిశుభ్ర నగరంగా, చెత్త రహిత ప్రాంతంగా తీర్చి దిద్దడానికి ప్రయత్నం ప్రారంబించడం జరిగిందని అన్నారు. ఈ ప్రయత్నంలో కార్పొరేటర్ లతో పాటు నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది చిత్త శుద్దితో పని చేస్తున్నారని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , కార్పొరేటర్ లు సంతోష్ రావు, దాసరి సాంబమూర్తి , సూర్య, వెంగళ బాపు, గట్ల రమేష్, రేణికుశీట్ల నిర్మల, చిదురాల నాగరాజు, నెలకంటి రాము, దేవిడ్ రాజు, వడ్లూరి రవి, నాయకులు కజంపురం రాజేందర్, మారెల్లి రాజిరెడ్డి, కందుల సతీష్, డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, డి ఇ ఇ లు అఫ్తాబ్, జగదీశ్వరుడు, షాభాజ్, సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, ఎ ఇ లు జమీల్, తేజస్విని, మీర్, చంద్రమౌళి, ఎ సి పి శ్రీహరి, టి పి ఎస్ నవీన్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంపత్, ఆర్ ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టి ఎం సి మౌనిక, నగర పాలక సంస్థ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## సకల జనుల సమ్మె తోనే తెలంగాణ అవతరణ

**- సామాజిక, ఆర్థిక తెలంగాణ కోసం పోరు చేయాలి-**

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవతరణ వేడుకలు



తెలంగాణ అవతరణ, గోదావరిఖని, జూన్ 2: సకల జనుల సమ్మె, అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని, సామాజిక, ఆర్థిక తెలంగాణ కోసం మరో పోరాటం చేయక తప్పదని అందుకు ప్రజలు, కార్మికులు సిద్ధంగా ఉండాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, ఏఐటీయుసి కేంద్ర కార్యదర్శి కె స్వామి లు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పాత్ర మరువలేనిదన్నారు. రాష్ట్రాన్ని సాధించుకొని 12 సంవత్సరాలు గడిచినా , ప్రజలకు , నిరుద్యోగులకు ఎలాంటి ఉపయోగం లేదని, రాష్ట్ర సాధన వల్ల నాయకులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప ప్రజలకు, నిరుద్యోగుల కు ఒరిగిందేమీ లేదని వారు అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం ఎన్నో పోరాటాలు, ఎంతో మంది త్యాగాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, ఉద్యోగుల సమ్మెలు ఈ పోరాటాన్ని ఉధృతం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని అందించాయన్నారు. కానీ, ఏ ఆకాంక్షలతో అయితే స్వరాష్ట్రం ఏర్పడిందో, ఆ ఫలాలను తెలంగాణ ప్రజలకు అందించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కి అధికార దుర్వినియోగంకు పాల్పడి లక్షల కోట్ల ప్రజల సొమ్మును గత ప్రభుత్వం దోచుకుందని వారు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సామాజిక, ఆర్థిక తెలంగాణ కోసం ఉద్యమించాలని వారు ప్రజలను, కార్మికుల ను కోరారు. సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె .కనకరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ, కార్పొరేటర్ మార్కాపురి సూర్య, పార్టీ ప్రజాసంఘాల నాయకులు తాళ్ళ పెల్లి మల్లయ్య, తొడుపునూరి రమేశ్ కుమార్, రెణికుంట్ల ప్రీతం, ఆసాల రమ, దుబాసి రేణుక, సిరిసిల్ల మల్లేష్, గంగారపు చంద్రయ్య, అసాల నవీన్, జెర్రీ పోతుల దేవయ్య, వై లెనిన్, జనగామ జగదీశ్వర్, జగన్, నాగరాజ్, గుంపుల కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన భద్రతపై భారత్ దృష్టి

**గ్రీన్ ఉనర్జీ ఉత్పత్తిపై ప్రణాళికలు**

న్యూఢిల్లీ, : ఇంధన భద్రతకు భారత్ పెద్ద పీట వేస్తోంది. సబ్సిడీలు ఇచ్చి దేశీయంగా డిమాండ్‌ను పెంచడంపై దృష్టి పెట్టింది. భవిష్యత్ ఇంధనంగా రూపొందనున్న హరిత హైడ్రోజన్ రంగంపై పట్టు సాధించేందుకు చైనా, భారత్‌లు చాలా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. పెద్ద ఎత్తున గ్రీన్ హైడ్రోజన్ అంటే పునర్వినియోగ ఇంధనాన్ని ఉపయోగించడం ద్వారా నీటి ఎలక్ట్రాలసిస్ ద్వారా ఉ త్పత్తయ్యే హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని నిర్మించుకునేందుకు ఇరు దేశాలు పెద్ద మొత్తంలో నిధులను ఖర్చు చేస్తున్నాయి. అయితే పారిశ్రా మిక ఆధిపత్యాన్ని నిలుపుకోవడంపై చైనా దృష్టి కేంద్రీకరించగా, పశ్చిమ దేశాల్లో ఈ రంగంలో కొంత స్తబ్దత నెలకొన్న నేపథ్యంలో ఇరు దేశాలు ఈ రంగంలో తమ మార్కెట్‌ను పెంచుకోవడానికి చూస్తున్నాయి. ఇందుకు అవసరమైన రాజకీయ సంకల్పం, ఆర్థిక తోడ్పాటు సమకూర్చుకుంటున్నాయి. వాతావరణ కాలుష్యానికి ఇతోధికంగా దోహదపడుతున్న బొగ్గుకు దూరంగా వెళ్లాలని చైనా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం 200కోట్ల డాలర్ల ప్రాజెక్టులో భాగమైం ది. భారత్ దాదాపుగా 210కోట్ల డాలర్ల విలువ చేసే సబ్సిడీల తోడ్పాటుతో 2030కల్లా ఏటా 50లక్షల మెట్రిక్ టన్నుల హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ప్రస్తుత గ్లోబల్ మార్కెట్‌కు ఐదు రెట్లు ఎక్కువగా వుంది. అప్పటికి చైనా ఉత్పత్తికి దాదాపుగా రెట్టింపని అంచనా వేస్తున్నారు. హించిన దానికన్నా మరింత అధికంగా వ్యయ పరిమితులు నెలకొంటూ వుండడంతో ఈ దశాబ్దం ప్రారంభంలో పెట్టుకున్న గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యాలకు దూరంగా పశ్చిమ దేశాలు వెనక్కి మళ్ళుతున్నాయి. అదే సమయంలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన చైనా, భారత్‌లు పెద్ద ఎత్తున ఉత్పత్తికి నడుం బిగించాయి. ఈ రంగంలో రెండు దేశాల లక్ష్యాలు వేర్వేరైనా ఇరు దేశాలకు ఉమ్మడిగా వున్నది రాజకీయ సంకల్పం, అధికారం. పెద్ద ఎత్తున తయారుచేయడం ద్వారా వ్యయం తగ్గేలా, డిమాండ్ పెరిగేలా మార్కెట్‌ను ఉనికిలోకి తీసుకురావడంపై దృష్టి పెట్టాయి. రిఫైనరీలు, ఎరువుల ప్లాంట్లు, ఉక్కు తయారీ సంస్థల నుండి హామీలకు సబ్సిడీలను ముడిపెడుతూ ప్రైవేటు పెట్టుబడులను భారత్

## అర్ధరాత్రి కానిస్టేబుల్ వీరంగం..
## రెస్టారెంట్ సిబ్బందిపై దాడి..

హైదరాబాద్: విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ఓ రెస్టారెంట్ సిబ్బందిపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన హైదరాబా ద్‌లోని టోలిచౌకిలో వెలుగుచూసింది. అర్ధరాత్రి విధులు నిర్వరిస్తున్న జ్ఞానేశ్వర్ అనే కానిస్టేబుల్ టోలిచౌకిలో ఉన్న అల్ రికాబ్ మండి రెస్టారెంట్‌ను అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచినందుకు అందులో పని చేస్తున్న సిబ్బందిపై దాడి చేశాడు.

ఓ వ్యక్తిని కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్ లాఠీతో దారుణంగా చితకబాదిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో రికార్డయ్యాయి. టోలిచౌకి పోలీసుల వివరాల ప్రకారం ఈ దాడి ఘటన ఏప్రిల్ 21న జరిగింది. హోటల్ నిర్దేశించిన సమయాని కంటే ఎక్కువ సేపు తెరిచి ఉ ంచడంపై సిబ్బందిని కానిస్టేబుల్ ప్రశ్నించాడు.. దీంతో ఆ వ్యక్తి కానిస్టేబుల్‌ను దూషించాడు.. అందువల్ల కానిస్టేబుల్ సదరు వ్యక్తిని కొట్టాడు, దాడికి పాల్పడిన కానిస్టేబుల్‌ను మరో ప్రాంతానికి బదిలీ చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు.

# ఆర్గానిక్ పద్ధతిలో అవకాడోలు పండిస్తున్న సునీల్ శెట్టి!



బాలీవుడ్ సీనియర్ నటుడు సునీల్ శెట్టి ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సేంద్రీయ బాట పట్టారు. తన ఫామ్‌హౌస్‌లో సేంద్రీయ వ్యవసాయం చేస్తూ ప్రకృతితో మమేకమవుతున్నారు. గురువారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫామ్‌లోని అవకాడో చెట్ల వీడియోను పంచుకున్నారు. "చెట్లపై పెరిగేదే అసలైన సంపద. ఇంట్లో పండించిన అవకాడోలు. గ్రీన్ థెరపీ. స్వచ్ఛమైన ఆనందం" అని ఆ వీడియోకు క్యాప్షన్ జోడించారు.గత కొంతకాలంగా తన ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలితో సునీల్ శెట్టి ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. ఇటీవల మనవరాలు ఎవారా పుట్టిన తర్వాత ఆయన ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. సునీల్ కుమార్తె అతియా శెట్టి, భారత టెస్ట్ క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ దంపతులకు ఎవారా మొదటి సంతానం. ఇదిలా ఉండగా, ఇటీవల మాతృదినోత్సవం సందర్భంగా సునీల్ శెట్టి కుమారుడు, నటుడు అహాన్ శెట్టి తన తల్లి మానా శెట్టి గురించి రాసిన ఓ ఎమోషనల్ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంది. "నాకు అత్యంత బలం, సురక్షితమైన ప్రదేశం నువ్వే. నా నుంచి ఏమీ ఆశించకుండా నన్ను ప్రేమించే ఏకైక వ్యక్తివి అమ్మ. హ్యాపీ మదర్స్ డే" అంటూ అహాన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చాడు. ఎంత పెద్దవాడినైనా తనకు ఎప్పుడూ తల్లి అవసరం ఉంటుందని అహాన్ భావోద్వేగంగా పేర్కొన్నాడు. ఈ పోస్ట్‌కు సునీల్ శెట్టి రెడ్ హార్ట్, దిష్టి చుక్క ఎమోజీలతో స్పందించగా, ఆయన కుమార్తె అతియా శెట్టి కూడా రెడ్ హార్ట్ ఎమోజీని కామెంట్ సెక్షన్‌లో పోస్ట్ చేసింది.

# దృశ్యం 3 తెలుగు హక్కులపై కోర్టుకెక్కిన శ్రీప్రియ!




'దృశ్యం' సినిమాలో కథానాయకుడు మోహన్ లాల్ కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చాయో... నిజజీవితంలో ఆయన సినిమా మేకర్స్ కూ అనే కష్టాలు ఎదురవుతున్నాయి. 'దృశ్యం' సక్సెస్ అయిన తర్వాత దానికి సీక్వెల్ తీసినప్పుడూ రకరకాల ఇబ్బందులను మేకర్స్ ఫేస్ చేశారు. అలానే ఇప్పుడు 'దృశ్యం 3' తెరకెక్కించినప్పుడూ హర్డిల్స్ వారికి తప్పడం లేదు. ఈ సినిమాను మలయాళంతో పాటు తెలుగులోనూ డబ్బింగ్ చేసి మేకర్స్ రిలీజ్ చేశారు. అయితే... ఈ విడుదలకు ముందు కొన్ని నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. దృశ్యం, దృశ్యం 2 చిత్రాలను తెలుగులో రాజ్ కుమార్ థియేటర్స్ ప్రై.లి. సంస్థ విడుదల చేసింది. ఈ సినిమా మొదటి భాగాన్ని తెలుగులో నటి శ్రీపియ తన దర్శకత్వంలో రీమేక్ చేసింది. అయితే రెండో భాగానికి వచ్చే సరికీ మాతృకను డైరెక్ట్ చేసిన జీతూ జోసెఫ్ తెలుగు రీమేక్ నూ డైరెక్ట్ చేశాడు. అప్పుడు ఈ రెండు సంస్థలకు పెద్ద ఇబ్బందులు ఎదురు కాలేదు. కానీ ఇప్పుడు వెంకటేశ్ (ఎవఅన్ఫ్‌వంప్త్ర) డేట్స్ ఖాళీ లేని కారణంగా 'దృశ్యం 3' సినిమాను ఆయన ఇప్పట్లో చేయలేని పరిస్థితి వచ్చింది. దాంతో మేకర్స్ మలయాళ చిత్రం 'దృశ్యం 3'నే తెలుగులో డబ్ చేయాలని అనుకు న్నారు. ఈ మూవీ ఫ్రాంచైజ్ హక్కుల విషయంలో సినిమా విడుదలకు ఒక రోజు ముందు రాజ్ కుమార్ థియేటర్స్ ప్రై.లి. మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. 'దృశ్యం 3' చిత్రానికి సంబంధించిన ప్రత్యేక తెలుగు హక్కుల సంపూర్ణ యజమానిగా ఉన్న రాజ్‌కుమార్ థియేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీప్రియా సేతుపతి, రాజ్‌కుమార్ సేతుపతి ఆధ్వర్యంలో, తమ మేధో సంపత్తి హక్కులను రక్షించుకునేం దుకు న్యాయపరమైన చర్యలు ప్రారంభించింది. మోహన్‌లాల్, మీనా తదితరులు నటిస్తున్న, జీతూ జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మలయాళచిత్రం 'దృశ్యం 3' తెలుగు రీమేక్ హక్కులపై తమకే ప్రత్యేక యాజమాన్యం ఉందని పేర్కొంటూ మద్రాస్ హైకోర్టులో కేసు వేసింది. ఈ కేసులో ఆశీర్వాద్ సినిమాస్‌కు చెందిన ఎం.జే. ఆంటోనీ, దర్శకుడు జీతూ జోసెఫ్, పానోరమా స్టూడియోస్, పెన్ స్టూడియోస్‌తో పాటు వారి ప్రతినిధులు, ఉద్యోగులు, హక్కుదారులు, లైసెన్సుదారులు ఎవరైనా ప్రపంచవ్యాప్తంగా 'దృశ్యం 3'ను తెలుగులో రీమేక్ చేయడం, నిర్మించడం లేదా వాణిజ్యపరంగా వినియోగించడం ద్వారా రాజ్‌కుమార్ థియేటర్స్‌కు ఉన్న ప్రత్యేక కాపీరైట్ హక్కులను ఉల్లంఘించకుండా శాశ్వత నిషేధాజ్ఞ జారీ చేయాలని కోరింది. వాదిపక్షం తరఫున సీనియర్ న్యాయవాది కె. రవి వాదనలు వినిపించారు. వాదనలు విన్న మద్రాస్ హైకోర్టు ప్రతివాదులందరికీ అధికారిక నోటీసులు జారీ చేసి, మూడు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. రాజ్‌కుమార్ థియేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రకారం, ఈ కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, 'దృశ్యం 3' తెలుగు రీమేక్ లేదాతెలుగు వినియోగ హక్కులకు సంబంధించి ఎవరైనా వ్యక్తి, సంస్థ, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్, ఓటీటీ ప్లాట్‌ఫామ్, ఫైనాన్షియర్ లేదామూడో పక్షం ఏదైనా ఒప్పందం,లైసెన్సింగ్ లేదా వాణిజ్య అవగా హనకు వస్తే, అది పూర్తిగా వారి స్వంత బాధ్యతపై జరుగుతుందని, ఈ కేసు తుది తీర్పుకు లోబడి ఉంటుందని పేర్కొంది. కోర్టు పేర్కొన్న అంశాలకు కట్టుబడే ఇప్పుడీ సినిమాను గురువారం తెలుగులోనూ విడుదల చేశారు. రాబోయే రోజుల్లో కోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో చూడాలి. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల కారణంగా తెలుగు వర్షన్ విడుదల అవుతుందో లేదో అనే సందేహాలకు తెరదించుతూ, గురువారం దీనిని థియేటర్లలో ప్రదర్శించడంతో మోహన్ లాల్ అభిమానులు, 'దృశ్యం' అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

# సత్యదేవ్ కొత్త సినిమా.. 'సమవర్తి' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్!



టాలీవుడ్ నటుడు సత్యదేవ్ సరికొత్త యాక్షన్ మోడ్‌లోకి మారిపోయాడు. ఆయన హీరోగా నటిస్తున్న 16వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తాజాగా వచ్చింది. ఈ చిత్రానికి 'సమవర్తి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ అదిరిపోయే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని ఒక పవర్‌ఫుల్ ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్ చేతిలో గొడ్డలి పట్టుకుని, మునుపెన్నడూ చూడని రీతిలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. ఒక వైల్డ్ రైడ్‌లా సాగే ఈ కథలో సత్యదేవ్ పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని చిత్రబృందం పేర్కొంది.రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత అఫీషియల్ బ్యానర్లపై జక్కిడి శివ, శశిధర్ సంయుక్తంగా ఈ హై-బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ వైల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌లో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్ తదతర నటీనటులు

# సినిమా

# మూడు సినిమాల నుంచి ఒక్కసారిగా తప్పించారు..



టెలివిజన్ యాంకర్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనసూయ భరద్వాజ్ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీ నటిగా కొనసాగుతున్నారు. యాంకర్‌గా వచ్చిన గుర్తింపును నటిగా విజయవంతంగా మలుచుకున్న అనసూయ, ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే తన కెరీర్ ప్రారంభ దశలో ఎదుర్కొన్న ఒక బాధాకర సంఘటనను తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కెరీర్ ప్రారంభంలో క్షణం, సోగ్గాడే చిన్ని నాయన వంటి చిత్రాల్లో అవకాశాలు రావడంతో నటిగా మంచి గుర్తింపు లభించిందని తెలిపారు. అయితే ఆమె కెరీర్‌లో నిజమైన మలుపు మాత్రం రంగస్థలం సినిమా ద్వారా వచ్చిందని చెప్పాలి. ఈ చిత్రంలో ఆమె పోషించిన 'రంగమ్మత్త' పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. సినిమా ఘన విజయం సాధించడంతో అనసూయకు నటిగా డిమాండ్ మరింత పెరిగింది. అయితే విజయాలతో పాటు వివాదాలు, సోషల్ మీడియా ట్రోలింగ్ కూడా తన జీవితంలో భాగమయ్యాయని అనసూయ తెలిపారు. తనపై జరిగే విమర్శలకు, ట్రోల్స్‌కు అవసరమైనప్పుడు గట్టిగానే సమాధానం ఇస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కెరీర్‌లో జరిగిన ఒక బాధాకరమైన సంఘటనను గుర్తు చేసుకున్నారు. "ఒక సమయంలో మూడు క్రేజీ సినిమాల కోసం నన్ను ముందుగా ఎంపిక చేశారు. కానీ తర్వాత ఎలాంటి కారణం చెప్పకుండా ఆ ప్రాజెక్టుల నుంచి నన్ను తొలగించారు. ఎందుకు తీసేశారు? ఏం జరిగింది? అన్న విషయంపై కనీస వివరణ కూడా ఇవ్వలేదు" అని అన్నారు. ఆ సంఘటన తనను తీవ్రంగా బాధించిందని అనసూయ వెల్లడించారు. "ఆ రోజు రాత్రి చాలా బాధేసింది. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో భర్త దగ్గర కూర్చొని వెక్కి వెక్కి ఏడ్చేశాను. ఆ బాధను జీర్ణించుకోలేకపోయాను" అని చెప్పారు. అలాగే తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలపై కూడా సోషల్ మీడియాలో అనవసర చర్చలు జరిగాయని ఆమె తెలిపారు. నేను అప్పుడప్పుడు డ్రింక్ చేస్తాను. కానీ పరిమితంగానే తీసుకుంటాను. ఆ విషయాన్ని కూడా కొందరు వివాదంగా మార్చి సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు అని పేర్కొన్నారు. అయితే ట్రోలింగ్ గురించి పెద్దగా పట్టించుకోనని, కాలక్రమంలో అలాంటి విషయాలను ఎదుర్కోవడం నేర్చుకున్నానని అనసూయ స్పష్టం చేశారు. "ఎవరు ఏమనుకున్నా, ఎన్ని ట్రోల్స్ చేసినా చివరికి నేను నా పనిని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాను" అని ధైర్యంగా చెప్పారు.

# 'పెద్ది' ఐటెం సాంగ్ వెనుక 50 రోజుల కష్టం ఉంది




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సన కలయికలో రాబోతున్న 'పెద్ది' చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. జూన్ 4న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న తరుణంలో, చిత్రబృందం ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా విడుదలైన ఈ సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లల్లో' ప్రోమో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. 'చీర.. చొక్కా.. చిక్కెడిపోవాలంటూ..' సాగే ఈ మాస్ లిరిక్స్ ముఖ్యంగా యువతను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.అయితే ఈ పాట వెనుక ఉన్న ఆసక్తికరమైన ప్రయాణాన్ని ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా మీడియాతో పంచుకున్నాడు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో తాను ఇప్పటివరకు సుమారు 30 పాటలు రాశానని, అయితే ఈ ఐటెం సాంగ్ కోసం చేసిన ప్రయోగం పూర్తిగా భిన్నమైనదని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా వచ్చే ఐటెం సాంగ్స్ తరహాలో కాకుండా, రెహమాన్ అద్భుతమైన కొత్త బాణీని అందించారని, ఆ ట్యూన్ వినడానికే తమకు ఐదు రోజులు పట్టిందని గుర్తుచేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకునే శైలిలో సాగే ఈ వినూత్నమైన పాటను పూర్తి చేయడానికి తనకు ఏకంగా 50 రోజుల సమయం పట్టిందని అనంత శ్రీరామ్ వివరించారు. ఇదే సినిమాలో ఇప్పటికే ఆకట్టుకున్న 'రైరా రారా' పాట గురించి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి గారి నుంచి వచ్చిన ప్రశంసను ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ పాట విన్న వెంటనే చిరంజీవి గారు స్వయంగా ఫోన్ చేసి, తన జీవిత తత్వాన్ని, ఆలోచనలను ఇప్పటి కాలానికి తగ్గట్టుగా అద్భుతంగా ఆవిష్కరించావంటూ కొనియాడారని, అది తన కెరీర్‌లోనే మర్చిపోలేని గొప్ప గౌరవమని ఆనందం వ్యక్తం చేశారు. కాగా, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ స్పెషల్ ఐటెం సాంగ్‌ను మే 23న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇందుకోసం భోపాల్‌లో ఒక భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేశారు. ఈ వేడుకలో మ్యూజిక్ లెజెండ్ ఏఆర్ రెహమాన్ స్వయంగా లైవ్ కాన్సర్ట్




Printer, Published and Owned by AMBATI PUBLICATIONS at H.No. 8-3-214, Mallikarjun Nagar, Godavarikhani, Dist. Peddapalli. Telangana State - 505 209."
Printers : Ganesh Offset Printers, Godavarikhani. Editor: P. Ramakrishna, RNI No. TELTEL/2021/02031, email : yadavpolaveni123456@gmail.com, Mobile : 7396644411